# పత్రికా ప్రకటన

(ది.27.02.2020)

## (ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పీజీ సెట్ - 2020)

**ఏఎన్‌యుపీజీ సెట్-2020** ద్వారా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పీజీ కళాశాలలు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం విశ్వవిద్యాలయం, ఒంగోలు; మరియు గుంటూరు & ప్రకాశం జిల్లాలోని అనుబంధ పీజీ కళాశాలలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన పత్రికా ప్రకటన **28.02.2020**వ తేదీన వివిధ దినపత్రికలలో ప్రచురించబడుతుంది. ఈ విద్యా సంవత్సరం అనగా 2020-21 ధరఖాస్తులు ఆన్‌లైన్‌లోనే వెబ్‌సైట్ **(www.anudoa.in / www.anu.ac.in)** ద్వారా 28.02.2020 వ తేదీ నుండి స్వీకరించబడుతాయి.

ఈ ప్రవేశ ప్రక్రియ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు సంబంధించిన **15 ఫ్యాకల్టీలలోని 43 కోర్సులకు, పీజీ డిప్లొమాలోని 5 కోర్సులు, 1 సర్టిఫికేట్ కోర్సుకు** నిర్వహించబడుతుంది.

ఏఎన్‌యుపీజీ సెట్-2020 ఆన్‌లైన్ ధరఖాస్తుకు వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ లింక్‌లో అభ్యర్థి యొక్క వ్యక్తిగత మరియు విద్యా అర్హతలకు సంబంధించిన సమాచారాన్ని నింపవలెను. ధరఖాస్తు ఖరీదు **గత సంవత్సరం వలె ఓసి / బిసి అభ్యర్థులకు రూ.600/- మరియు ఎస్.సి/ఎస్.టి/పి.హెచ్.సి అభ్యర్థులకు రూ.500/-** లుగా నిర్ణయించబడింది. ఈ రుసుమును డెబిట్ కార్డు / క్రెడిట్ కార్డు / ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ సదుపాయంతో ఆన్‌లైన్‌లోనే చెల్లించవచ్చును. ధరఖాస్తును ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయడానికి అపరాధ రుసుము లేకుండా **20.04.2020** వ తేదీ వరకు, **అపరాధ రుసుము రూ.500/-తో 27.04.2020**వ తేదీ వరకు మరియు **తత్కాల్ రుసుము రూ.1,000/-తో 30-04-2020**వ తేదీ వరకు గడువు తేదీలుగా నిర్ణయించడం జరిగింది.

**ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసేముందు వెబ్‌సైట్‌లో ఉన్న పూర్తి ప్రాస్పెక్టస్‌ను చదవ వలసినదిగా అభ్యర్థులకు తెలపడమైనది.**

మరిన్ని వివరములకు ల్యాండ్ లైన్ నంబర్లు 0863-2346138 / 171 మరియు మొబైల్ నంబర్ 9440258822 లను సంప్రదించగలరు.

**డైరెక్టర్**
**డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్**